


ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం | 19 మే , 2026 | పేజీలు : 07

## ప్రజల్లో ఆరోగ్య చైతన్యం.. సామాజిక బాధ్యత పెరగాలి

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ప్రజల్లో ఆరోగ్య చైతన్యంతో పాటు సామాజిక బాధ్యత పెరగాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.ప్రజా పాలప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం నకిరేకల్ పట్ట ణంలో నిర్వహించిన మారథాన్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడలు, వ్యాయా మం అవసరమన్నారు.మారథాన్‌లాంటి కార్యక్రమా లు ఆరోగ్య అవగాహనపెంపొందించడంతో పాటు సమాజం పట్ల బాధ్యతను గుర్తు చేస్తాయని తెలి పారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడమే ప్రజా పాలన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు, మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్, పట్టణ సీఐ హరి బాబు,ఎంఈఓ మేక నాగయ్య,వ్యాయామ ఉపాధ్యా యుడు చింతకాయల పుల్లయ్య పాల్గొన్నారు.




### ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలి

కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెంటనే మిల్లులకు తర లించాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారులను ఆదేశించారు.మండలం లోని,పట్టణంలోని మూసీ రోడ్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ధాన్యం కొనుగోళ్లు వేగ వంతం చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు చేయా లన్నారు. కేంద్రాల్లో తాగునీరు, టార్పాలిన్లు, హమా లీల సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని సూచిం చారు.వారి వెంట పిఎసిఎస్ చైర్మన్ నాగులవంచవెం కటేశ్వరరావు, సివిల్ సప్లై అధికారుల రాచకొండ జ్యోతి,నరేందర్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శారీరక,మానసిక ఆరోగ్యంపై దృష్టి

### నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ పిలుపు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రతి ఒక్కరూ శారీరక,మానసిక ఆరోగ్యంపై దృష్టి సారించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ప్రజా పాల ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం జిల్లా క్రీడలు,యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో డాక్టర్స్ కాలనీలోని విద్యా గ్రామర్ స్కూల్లో నిర్వహించిన యోగ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఫిట్ యాక్టివ్ తెలంగాలో భాగంగా ఈ నెల 18 నుంచి 23 వరకు యువజన వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.రోజువారీ పనులతో శరీరం అలసిపోతుందని, ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు వ్యాయామం, యోగ అలవాటు చేసుకోవాలని సూచించారు. యోగను జీవితంలో భాగం చేసు కుంటే రోగాలు దరిచేరవని, శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు.ఈ వారంలో ఫిట్‌నెస్‌తో పాటు పర్యాటకానికి సంబం ధించిన కార్యక్రమాలు కూడా ఉంటాయని చెప్పారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి,జెడ్‌పిసిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి,జిల్లా క్రీడలు,యువజన సర్వీసుల శాఖ అధికారి అక్బర్ అలీ,మున్సిపల్ కమి



షనర్ శరత్ చంద్ర పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన 2కే మారథన్‌ను కలెక్టర్ ప్రారంభించి స్వయంగా పాల్గొన్నారు.



## వేగంగా డబుల్ ఇండ్ల పనులు

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద లబ్ధిదారులకు అవసరమైన మౌలిక సదు పాయాల కల్పన పనులను అధికారులు అత్యవంత వేగవంతంగా చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశించారు. సోమవారం ఆయన ఆర్డీవో, మున్సిపల్, గృహ నిర్మాణశాఖ అధికారులతో కలిసి ఇళ్ల మరమ్మతు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదప్రజలు ఆత్మగౌరవంతో నివసించాలనేదే ప్రభుత్వ ఆశయమన్నారు. ఈ నెల 26వ తేదీ వరకు రోడ్లు, విద్యుత్ లైన్లు, డ్రైనేజీ వ్యవస్థ, రక్షిత తాగునీరు, వీది దీపాల వంటి ప్రాథమిక వసతులన్నింటిని పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించేందుకు వీలుగా సిద్ధం చేయాలన్నారు. ఇందుకు అవసర మైన ప్రత్యేక నిధుల మంజూరు కోసం తాను స్వయంగా గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితోపాటు జిల్లా ఉన్న తాధికారులతో మాట్లాడి నిధులను కేటాయింపచేసినట్లు వివరిం చారు. కాబట్టి అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను గడు వులోగా ముగించాలన్నారు. అతి త్వరలోనే అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లను పంపిణి చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్ర మంలో ఆర్డీవో రమణారెడ్డి, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, మున్సి పల్ అధికారులు, తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం


**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** 2026/27 విద్యా సంవత్సరానికి గిరిజన బాలికల మినీ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాల కోసం దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గిరిజన సంక్షేమ గురుకుల విద్యాల యాల సంస్థ రీజినల్ కోఆర్డినేటర్ బి.జాను నాయక్ తెలిపారు.1వ తరగతిలో నల్లగొండ జిల్లా లోని మినీ గురుకులాల్లో ప్రవేశాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.అబ్బాయిలకు 1వ తరగతిలో 30,2వ తరగతిలో 20, 3వ తరగతిలో 3, 5వ తరగతిలో 2 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. అలాగే బాలికలకు 1వ తరగతిలో 30, 2వ తరగతిలో 21,3వ తరగతిలో 8,4వ తరగతిలో 6 ఖాళీలు ఉన్నట్లు వెల్లడించారు.చందంపేట మినీ గురుకులంలో 1వ తరగ తిలో 30,2వ తరగతిలో 11, 5వ తరగతిలో 8 ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు.ప్రవేశాలకు ఆసక్తి గల విద్యార్థులు జూన్ 3 సాయం త్రం 5 గంటల లోపు దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు.

## భూమి కోసం అక్కను హత్య చేసిన తమ్ముడు






## నామినేటెడ్ పాలక మండళ్లను వ్యతిరేకిస్తూ ఎఐకెఎస్ నిరసనలు





## యోగా మెడిటేషన్, వాక్ మారథాన్

ప్రజాపక్షం/నేరేడుచర్ల: ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా క్రీడాశాఖ ప్రణాళికలో సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యోగా మెడిటేషన్, వాక్ మారథాన్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యోగా నేర్పించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సోమ సుందర్‌రెడ్డి, ఎంపీవో నాగరాజు, ఎంఈవో బాలు, ప్రధానోపాధ్యాయులు మధు, యోగా టీచర్స్ శృతి, పంచాయతీ కార్యదర్శులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడిగా అప్పిరెడ్డి



ప్రజాపక్షం/నేరేడుచర్ల: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా దొండపాటి అప్పిరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు, రైతులు శాలువాలతో చైర్మన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, సహకార సంఘం డైరెక్టర్లు కట్టా సత్యనారాయణరెడ్డి, చందమల్ల వెంకన్న, శంకరచారి, వేముల ప్రాన్సిస్ పాల్గొన్నారు.

## రైతులు మితిమీరిన రసాయనాలు వాడొద్దు

ప్రజాపక్షం/చింతలపాలెం : రైతులు మితిమీరిన రసాయనాలను వాడవద్దని కెవికె కంపసాగర్ శాస్త్రవేత్తలు డాక్టర్ కె. చంద్రశేఖర్, కె. సాయికృష్ణ కోరారు. సోమవారం చింతలపాలెం రైతు వేదిక నందు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వానాకాలం సీజన్‌కు ముందే రైతులు విత్తన రకాల ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. అధికంగా యూరియా వాడడం వలన నేల సారం తగ్గిపోతుందని, దాని వల్ల కలిగే అనర్థాలపై రైతులకు అవగాహన కల్పించారు. రసాయన పిచికారిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నూతన వరి వంగడాలు, సేంద్రీయ వ్యవసాయం, పంట మార్పిడిపై శిక్షణ ఇచ్చారు. వ్యవసాయ విస్తరణ అధికారి డి. సంధ్య, రైతులు మోర్తాల ముత్తారెడ్డి, యర్రబోలు శ్రీనివాస్ రెడ్డి, యర్రం లక్ష్మారెడ్డి, వెంకటప్పరెడ్డిలు పాల్గొని శాస్త్రవేత్తలతో ముఖాముఖి చర్చించారు.



## గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు



ప్రజాపక్షం/చింతలపాలెం : చింతలపాలెం గ్రామ పంచాయితీలో పంచాయితీ కార్యదర్శి, సిబ్బంది కలిసి సాగిస్తున్న అక్రమాలు, నిధుల దుర్వినియోగంపై గ్రామ ప్రజలు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ పరిధిలో గత కొంతకాలంగా భారీ ఎత్తున అవినీతి, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపించారు. ముఖ్యంగా ప్రభుత్వ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారన్నారు. జడ్‌పి హైస్కూల్‌కు సంబంధించిన ప్రభుత్వ భూమిని ఆక్రమించి, అక్రమంగా ఇల్లు కట్టుకున్న వారికి పంచాయితీ రికార్డుల్లో తప్పుడు వివరాలు ఎక్కించారని విమర్శించారు. గత రెండు సంవత్సరాలుగా ప్రజల దగ్గర ఇంటి పన్నులు వసూలు చేస్తూ దొంగ రశీదులు, దొంగ బిల్ బుక్స్ సృష్టించి గ్రామ పంచాయితీలో జమ చేయాల్సిన డబ్బులను అక్రమంగా వారి సొంత జేబుల్లోకి మళ్లించుకుంటున్నారని విమర్శించారు. ఇంటి స్థలాలను రికార్డులలో నమోదు చేసేందుకు ప్రభుత్వ ధరల కంటే వేలకు వేలు లంచాలు వసూలు చేస్తూ, డబ్బులు ఇస్తేనే రికార్డుల్లో పేరు నమోదు చేస్తామని డిమాండ్ చేస్తున్నారని చెప్పారు. గత రెండు సంవత్సరాలుగా సర్పంచ్ పదవి ఖాళీగా ఉండటంతో అడిగే వారు లేరని పంచాయితీ నిధులను అడ్డగోలుగా పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. గతములో ఇట్టి విషయమై ఎంపిడిఓకు ఫిర్యాదు చేసిన నేటి వరకు గ్రామ పంచాయితీ కార్యదర్శిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## టూరిజం గైడ్ శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలి



### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : గ్రాడ్యుయేట్ చదువుతున్న, పూర్తి చేసిన వారు టూరిజం గైడ్ శిక్షణ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పర్యాటక శాఖ షెడ్యూల్ 18 మే నుండి 23 మే 2026 వరకు కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న టూరిజం ప్రదేశాలు, మ్యూజియాలు, చారిత్రక కట్టడాల గురించి పర్యాటకులకు వివరించడానికి పురావస్తు శాస్త్రం కోర్సు, మ్యూజియాలజీ కోర్సు, టూరిజం గైడ్‌గా వ్యవహరించడానికి వారికి అవసరమైన శిక్షణ అందించబడుతుందన్నారు. అర్హులైన వారు జూన్ 10లోపు http://forms.gle/4xgGqK9PKKaG4kYr6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 9849905722, 9849905723 సం ప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి బి. వెంకట్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

ప్రజాపక్షం/అర్వపల్లి : అర్హులైన నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు దశలవారీగా అందజేస్తామని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం మండలంలోని కొమ్మాల నుండి మద్రిబాయితండ వరకు రూ.1కోటి 68లక్షల ఎస్‌టి ఎస్‌డిఎఫ్ నిధులతో నిర్మించే బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అర్వపల్లి కొమ్మాల బిటి రోడ్డు రెన్యూవల్‌కు రూ.9 కోట్ల అంచనాలు రూపొందించారన్నారు. త్వరలో ముఖ్యమంత్రిని కలిసి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ నెలాఖరులోగా ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేస్తామన్నారు. గ్రామాల్లో ధాన్యం తరలింపుకు సర్పంచులు బాధ్యత తీసుకోవాలని కోరారు. అనంతరం మదర్ డెయిరీ పాల కేంద్రాన్ని ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ కుంటి గౌర్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు దరూరి యోగానందాచార్యులు, దేవస్థాన చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, గుడిపెల్లి మధుకర్ రెడ్డి, తహశీల్దార్ శ్రీకాంత్, ఎంపిడిఓ ఝాన్సీ, పిఆర్ డిఈ రాంబాబు, ఏఈ కుమారస్వామి, మండల అధ్యక్షులు మోరపాక సత్యం పాల్గొన్నారు.





## దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు

ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ : అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బాలెంల గ్రామంలో లబ్ధిదారు తంతేనపల్లి నిర్మల జానయ్య ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాలి మమత నాగరాజు, మాజీ సర్పంచ్ మారేపల్లి ప్రభాకర్, నాయకులు మామిడి తిరుమలేష్, సారిపల్లి మంగయ్య, పేరం మంగయ్య, అబ్దుల్ రహీం, కొండపల్లి దిలీప్ రెడ్డి, ఎలిమినేటి అభినయ్ పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులే సోసియే స్పోర్ట్స్ లక్ష్యం



ప్రజాపక్షం/కోదాడ: గ్రామీణ ప్రాంత క్రీడాకారులలో దాగిన ప్రతిభాపాటవాలు బహ్య ప్రపంచానికి తెలియజేయటమే సోసియే స్పోర్ట్స్ సంస్థ లక్ష్యమని సంస్థ అధ్యక్షులు కృష్ణవీర ఫణీంద్ర, శ్రీనివాసులు అన్నారు. శనివారం రాత్రి కోదాడ, కోమరబంద గ్రామాలకు చెందిన వాలీబాల్ క్రీడాకారులకు ఒక్కొక్క గ్రామానికి 10వేల రుపాయాల విలువ గల వాలీబాల్ కిట్లు పంపిణీ చేసి మాట్లాడారు. క్రీడాకారులకు, కోచ్‌లకు భవిష్యత్‌లో ఉపాధి కల్పించేందుకు తమ సంస్థ పలు యాప్‌ల ద్వారా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి తెలుగు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 1600 వందల కిలోమీటర్లు ప్రయాణించి 800 మంది క్రీడాకారులను, 100 మంది కోచ్‌లను కలిసి 60 కిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు వెంకట్, నవీన్‌కుమార్, సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు తమ్మిశెట్టి శ్రీనివాసరావు, పంది కల్యాణ్, గోపి, జూనియర్ కల్యాణ్, తురక సాయిరాజ్, శ్యాం, జూలూరి వీరభద్రం, మారుతి శ్రీనివాస్, సూర్యానారాయణ, వాలీబాల్ క్రీడారాలు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట



ప్రజాపక్షం/సూర్యాపేట (ఆత్మకూర్(ఎస్)) : మండలంలోని బొట్యాతండ గ్రామంలో నాభిశిల (బొడ్రాయి) ప్రతిష్ఠా మహోత్సవం, శ్రీఈదమ్మ తల్లి 5వ వార్షికోత్సవాన్ని గ్రామ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య అరుణ మల్సూర్ నాయక్, నాయకులు భూక్య వెంకన్న, భూక్య బాలు, మోహన్ నాయక్, సురేష్ పాల్గొన్నారు.

## గ్రామ సమగ్రాభివృద్ధే లక్ష్యం

ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : గ్రామ సమగ్రాభివృద్ధే లక్ష్యమని సర్పంచ్ భూక్య జామా నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని జల్మలకుంట తండలోని ఒక కాలనీలో నీటి కష్టాలను చూసి మిషన్ భగీరథ నీటికి సంబంధించిన పైపులైన్‌ను కాలనీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాథమిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. పైపులైన్ ద్వారా మంచినీరు కాలనీకి చేరుకోవడంతో కాలనీ మహిళలు, ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.



## అధికారులు, మిల్లర్లతో ఎమ్మెల్యే రివ్యూ మీటింగ్

**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలానికి సంబంధించిన ధాన్యం కొనుగోలు అంశంపై అధికారులు, మిల్లర్లతో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ రైతులు తీసుకొచ్చే ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తగిన సౌకర్యాలు కల్పిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిల్లర్లు కూడా సమన్వయంతో పనిచేసి ధాన్యం తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## దేవుజీ మృతి పార్టీకి తీరనిలోటు

**ప్రజాపక్షం/చివ్వెంల** : గుగులోతు దేవుజీ మృతి పార్టీకి తీరని లోటని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని సేవాలాల్ తండకు చెందిన గుగులోతు దేవుజీ ఇటీవల మృతి చెందగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగులోతు బీకి గోరా నాయక్, గుగులోతు నాగు నాయక్, ఉపసర్పంచ్ రవి నాయక్, వార్డు సభ్యులు లక్ష్మణ్, వీరన్న నాయక్, నాయకులు పాండు, చాంప్ల, వీరన్న, అచ్చెమ్మ పాల్గొన్నారు.

## శ్రీగంగదేవమ్మ తల్లి పండుగ



**ప్రజాపక్షం/చివ్వెంల** : మండలంలోని బీబీగూడెం గ్రామంలో యాదవ సోదరుల ఆరాధ్యదైవం శ్రీగంగ దేవమ్మ తల్లి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలు ఆయురారోగ్యాలతో బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాదవ కుల పెద్దలు కోడి బిక్షం, వర్రె సతీష్, కోడి నాగరాజు, వర్రె మహేష్, కోడి శివ, మారయ్య, బొల్లం సైదులు, నల్లబోతు నాగయ్య, కాంగ్రెస్ నాయకులు పడిదల రవి పాల్గొన్నారు.

## ఉపాధి పనుల పరిశీలన

**ప్రజాపక్షం/నడిగూడెం:** ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశానికి వెళ్లి జరుగుతున్న పనుల తీరును సోమవారం సర్పంచ్ కేసగాని సరిత లక్ష్మణ్ పరిశీలించారు. పనులకు వస్తున్న కూలీల వివరాలు, వారి హాజరు పట్టికను క్షుణంగా పరిశీలించారు. ఉపాధి కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారికి కల్పించాల్సిన మౌళిక వసతులు, కొలతల ప్రకారం పని చేయాలని కూలీలకు సూచించారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సతీష్, ఉప సర్పంచ్ కోట చంద్రశేఖర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మల్లారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు, కూలీలు పాల్గొన్నారు.

## ప్రత్యేక కార్యాచరణతో ప్రజల వద్దకే పరిపాలన



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణ ద్వారా పరిపాలనను నేరుగా ప్రజల వద్దకే తీసుకెళ్తున్నామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో యువత, క్రీడాకారుల అభ్యున్నతి కోసం ఏర్పాటు చేసిన క్రీడా, యువజన వారోత్సవాల ఉత్సవాలను ఆయన ప్రారంభించి పిల్లలతో కలిసి యోగసనాలు వేసి వారితోపాటు పరిగెత్తి అందరిని ఆశ్చర్యపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను, శారీరక సామర్థ్యాన్ని పెంపొందించేందుకు క్రీడలు అద్భుత సాధనాలని కొనియాడారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాల క్రీడాకారులను గుర్తించి వారిని జాతీయ స్థాయికి చేర్చేందుకు ప్రభుత్వం అన్ని రకాల శిక్షణ వసతులను, అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. దేశ భవిష్యత్తుకు యువత చేతుల్లో ఉందని, ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## చండూరులో క్రీడా , యువజన వారోత్సవాలు




**ప్రజాపక్షం/చండూరు:** విద్యార్థులు , యువత క్రీడల పట్ల అవగాహనను పెంపొందించుకోవాలని చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. సోమవారం చండూరు మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో జరుగు క్రీడా , యువజన వారోత్సవాలను మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అధికారుల ,కౌన్సిలర్ల తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు ,యువతకు క్రీడా పోటీలు నిర్వహించి క్రీడల పట్ల అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. సోమవారం క్రీడా మైదానంలో స్థానిక ఫిజికల్ డైరెక్టర్లు , వాకర్స్, విద్యార్థులు ,యువతచే ధ్యానం, యోగతో పాటు చండూరు మెయిన్ రోడ్ వెంట 2కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బంగారు యాదగిరి, ఎంఈఓ ఊట్కూరి సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు కటకం రమేష్ , తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్ , జెల్ల ధనమ్మ శ్రీనివాస్ , కోఆప్షన్ సభ్యులు ఖలీల్ , పోలీస్ , మున్సిపల్ ,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 20వ తేదీన మెడికల్ షాపుల బంద్



**ప్రజాపక్షం/రామన్నపేట** : ఆన్‌లైన్ మందుల వినియోగంవల్ల ప్రజారోగ్యానికి తీవ్రముప్పు వాటిల్లుతుందని, ఫార్మా రంగాల్లో ఉన్న వివిధ సమస్యలు మొదలు, ఇమిటేషన్ మందుల ప్రభావం మరియు దేశవ్యాప్తంగా ఉన్న కెమిస్ట్ సమస్యలను పరిష్కారం కోసం దేశవ్యాప్త నిరసన బంద్ పాటించడం జరుగుతుందని అత్యవసర విభాగం మెడికల్ షాపులు దేశం మొత్తం బంద్ పాటిస్తున్నందున ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిందిగా మెడికల్ సూపరేండెంట్, పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్, మండల తహాశీల్దార్ లకు ముందస్తు సమాచారం ఇవ్వడం జరిగిందని జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాపోలు రమేశ్ సోమవారం తెలిపారు. ఈ మేరకు జరిగిన కార్యక్రమంలో మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పోతరాజు శంకరయ్య, అసోసియేషన్ సభ్యులు నరసింహ, కరుణాకర్, సోమయ్య, రాయ్, వెంకటేష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర శిక్షణ తరగతులు జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట మండలం తుమ్మలగూడెం గ్రామంలో సమావేశం నిర్వహించిన అనంతరం కరపత్రం విడుదల చేశారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రామన్నపేట మండలం రామన్నపేట మండల పరిధిలోని తుమ్మలగూడెం గ్రామంలో వికలాంగుల సమస్యలు పరిష్కారం కావాలని, ఈ మండలంలో వికలాంగుల సర్టిఫికెట్ వచ్చి మూడు సంవత్సరాలు గడిచిన పెన్షన్ వచ్చే పరిస్థితి లేదు. వెంటనే వాళ్లకు కొత్తగా సదరం సర్టిఫికెట్ తోపాటు యూడిఐడి కార్డు అమలు చేయాలి వికలాంగులకు ఐదు శాతం కలిగి ఉన్న రామన్నపేట మండలంలో వికలాంగులకు ఇంద్రమ్మ ఇల్లు రావడంలేదు వెంటనే వికలాంగులు ఇండ్లు కట్టించాలని ఇండ్లు స్థలం లేనివారికి స్థలం ఇచ్చి ఇల్లు కట్టేయాలి. అందుకోసం జిల్లా వ్యాప్తంగా 17 మండలాల నుండి పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల కార్యదర్శి గిరికల లింగస్వామి, మండల ఉపాధ్యక్షులు నాగు నరసింహ, రామన్నపేట టౌన్ నాయకులు పాలశం పరుశురాం, సువికిష్టయ్య, లావణ్య, మాంకాలమ్మ, చిన్నోజు శ్రీనివాస్ చారి, తుమ్మలగూడెం గ్రామం ఉపాధ్యక్షులు నర్సోజి, కట్ట పవన్, బందల రామచంద్రం, రాములు పాల్గొన్నారు.



## వైటిపిఎస్‌ను సందర్శించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దామరచర్ల మండలం వీర్లపాలెంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ప్లాంట్‌లోని యూనిట్3లో టర్బైన్ డ్రైవెన్ బాయిలర్ ఫీడ్ పంప్ వద్ద లూబ్రికేషన్ ఆయిల్ లీక్ కావడం వల్ల మంటలు చెలరేగి అగ్ని ప్రమాదం జరిగింది. కాగా సోమవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధికారులతో కలిసి ప్రమాదం జరిగిన యూనిట్ సందర్శించారు. ప్రమాదం జరిగిన పరిస్థితి సమీక్షించారు. ఈ ప్రమాదంలో కంట్రోల్ కేబుల్స్, వాల్వ్‌లు దెబ్బతిన్నప్పటికీ, ప్రధాన యంత్రాలకు ఎలాంటి నష్టం జరగలేదని అన్నారు. అలాగే ఎవరికి ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలియచేశారు. కంట్రోల్ రూమ్‌కు వెళ్లి ప్రమాదం జరిగిన సీసీ టీవీ విజువల్స్‌ను పరిశీలించారు. అతి త్వరలో నూతన కంట్రోల్ కేబుల్స, వాల్వ్‌లు అమర్చి తిరిగి ప్రారంభిస్తామని తెలియచేశారు. ఆయన వెంట అధికారులు, ఉద్యోగులు, స్తానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 108 వాహనంలో ప్రసవం ... తల్లిబిడ్డ క్షేమం




**ప్రజాపక్షం/చండూరు:** అంబులెన్స్ లో గర్భిణీ పండింటి మగ బిడ్డకి జన్మనిచ్చిన ఘటన సోమవారం చండూరు మండలంలో చోటుచేసుకుంది.

చండూరు మండలం దోనిపాముల గ్రామానికి చెందిన గాదే రాధా కి సోమవారం తెల్లవారుజామున ఉదయం 4గంటల సమయంలో పురిటి నొప్పులు రావడంతో గర్భిణీ కుటుం బ సభ్యులు 108 వాహనానికి సమాచారం ఇవ్వగా సమాచారం అందుకున్న 108 సిబ్బంది మహేష్ కుమార్ (ఈఎంటి) ,రామకృష్ణ (పైలెట్) అంబులెన్స్‌తో దోనిపాములకు చేరుకొని గర్భిణీని నల్లగొండ ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గ మధ్యలో పురిటి నొప్పులు అధికంగా రావడంతో నల్లగొండ సమీపంతో గర్భిణీ పండింటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నప్పటికి నల్లగొండ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గర్భిణీకి నార్మల్ డెలివరీ చేసిన 108 సిబ్బంది ఈఎంటి మహేష్ కుమార్ , పైలెట్ రామకృష్ణను గర్భిణీ కుటుంబ సభ్యులు అభినందించారు.

## భూగర్భ జలాల పెంపుదల కోసం వర్షపు నీటిని సంరక్షించుకోవాలి

**ప్రజాపక్షం/చండూరు:** భూగర్భ జలాల పెంపుదల కోసం వర్షపు నీటిని సంరక్షించుకోవడం మనందరి బాధ్యతగా స్వీకరించాలని ఎంపిడిఓ బండారు యాదగిరి అన్నారు. జలశక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా కళాజాత బృందాలచే గ్రామాలలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. సోమవారం మండలంలోని బంగారిగడ్డ , దోనిపాములు, నెర్మట, కొండాపురం గ్రామాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ యాదగిరి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో పచ్చదనం ,పరిశుభ్రతతో పాటు నీటి సంరక్షణపై పంచాయితీ పాలకవర్గాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బంగారిగడ్డ సర్పంచ్ బోయపల్లి సునీతశ్రీనివాసులు , ఉప సర్పంచ్ మహ్మద్ మహబూబ్, ఎంపిఓ కోటి, ఏపిఓ శ్రీనివాస్ ,వార్డు సభ్యులు తలారి ముత్తయ్య పాల్గొన్నారు.





## ఎమ్మెల్యేను కలిసిన సిరిపురం కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/రామన్నపేట** : సిరిపురం కాంగ్రెస్ నాయకులు సోమవారం స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశంను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం సిరిపురం గ్రామ వివిధ సమస్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి సత్యసాయి బాబు, రామన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మి జగన్మోహన్, సిరిపురం గ్రామశాఖ అధ్యక్షులు సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, సిరిపురం మాజీసర్పంచ్ అప్పం లక్ష్మి నర్సు, సిరిపురం వార్డ్ మెంబర్స్ కంకల అర్చన మల్లేశం, వెంకటేశం, యాదయ్య పాల్గొన్నారు.

## డాక్టర్ కృష్ణ మృతి గ్రామానికి తీరనిలోటు

**ప్రజాపక్షం/నడిగూడెం:** గ్రామీణ వైద్యుడు కందాల కృష్ణ అకాల మృతి గ్రామానికి తీరనిలోటని గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఉదయం మృతి చెందిన కృష్ణ మృతదేహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో వైద్యుడిగా పనిచేస్తూ అందరితో కలివిడిగా ఉండే కృష్ణ మృతి ఎ ంతో బాధకరమని అన్నారు. నివాళులర్పించిన వారిలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, దున్న లింగయ్య, మామిడి రామకృష్ణ, గుండు మహేందర్, ప్రసాద్, కాసాని మాధవి, గోపినాథ్, షేక్ నాజీయా, పల్లపు శ్రీనివాస్, గుండు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## యోగాతో మనసు నియంత్రణ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : యోగా చేయడం ద్వారా మనసును అదుపులో ఉంచవచ్చని అన్ని రకాలుగా శారీరకంగా ఆరోగ్యంగా ఉండేందుకు దుహదపడుతుందని ఎండిఓ సత్యానారాయణ రెడ్డి తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పోచంపల్లి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం అధికారులు ఆఫీసు సిబ్బంది మహిళా సంఘాల నాయకులు యువకులతో ఆయన యోగ చేసి 2కి మీ వాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి మజీద్ యోగ అసోసియేషన్ అధ్యక్షులు డా.సీత భాస్కర్, చింతల రామకృష్ణ, యోగ శిక్షకురాలు, కేమ విష్ణు, చింతకింది కిరణ్, చిలువేరు బాల నరసింహా, యువజన సంఘాల, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దు

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ట్రాపిక్‌కుఅంతరాయం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సైదిరెడ్డి అన్నారు. సోమవారం నేరేడుచర్ల పట్టణంలో తన సిబ్బందితో కలిసి పట్టణంలోని ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ల వెంట ఉన్న తోపుడు బండ్లు, పండ్లు అమ్ముకునే వాళ్ల బండ్లని పక్కకు జరిపించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేశారు. అనంతరం వీధి వ్యాపారులకు ట్రాఫిక్ సమస్యల పట్ల కౌన్సిలింగ్ ఇచ్చారు. పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## 200 ఎకరాల పట్టా భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని ఫిర్యాదు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** నియోజకవర్గ పరిధిలో గల మేళ్లచెరువు రెవిన్యూ సర్వే నెంబర్ 1057లో 220 ఎకరాల రైతుల పట్టా భూములను భూభారతి నిషేదిత జాబితా (22ఎ) నుండి తొలగించాలని, అక్రమంగా భూభారతి నిషేదిత జాబితాలో చేర్చి రైతులను వేధింపులకు గురిచేస్తున్న రెవిన్యూ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధిత రైతులు, న్యాయవాది కమతం నాగార్జున సోమవారం ప్రజావాణిలో ఆర్డీవో శ్రీనివాసులు ను కలిసి ఫిర్యాదు చేశారు. మేళ్లచెరువు సర్వే నెంబర్ 1057లో మొత్తం 631 ఎకరాల భూమి ఉండగా, ఇందులో 18.15 ఎకరాలు ప్రభుత్వ భూమి, 8.06 ఎకరాల సిలింగ్ భూమి, 156 ఎకరాల భూదాన్ భూమి కలదు. మిగులు దాదాపు 463.02 ఎకరాల పట్టా భూమి కలదు. ఈ విస్తీర్ణంలో 110 ఎకరాల పట్టా భూమి మైహోం సిమెంట్ పరిశ్రమ వద్ద ఉన్నది. దాదాపు 333 ఎకరాల పట్టా భూమి రైతుల వద్ద ఉన్నవి. రైతుల వద్ద ఉన్న 333 ఎకరాల పట్టా భూమిలో 220 ఎకరాల భూమి ప్రభుత్వం, సిలీంగ్ భూమి అంటూ ఎటువంటి సమాచారం పట్టాదారులకు ఇవ్వకుండా భూభారతి నిషేత జాబితా (22 ఎ) లో ఇటీవల రెవిన్యూ అధికారులు అక్రమంగా చేర్చాలని ఆర్డీవోకు రైతులు, న్యాయవాది కమతం నాగార్జున వివరించారు. మైహోం సిమెంట్ పరిశ్రమ కబ్జాలో ఉన్న ప్రభుత్వ, సిలింగ్, భూదాన్ భూములు మొన్నటి వరకు నిషేదిత జాబితాలో ఉండగా, ప్రస్తుతం ఆ భూములను నిషేదిత జాబితా నుండి తొలగించి రైతుల పట్టా భూములను నిషేదిత జాబితాలో పెట్టినట్లు నాగార్జున ఆర్డీవో శ్రీనివాసులు కు వివరించారు. రైతుల పట్టా భూములను ఏకపక్షంగా సిలింగ్ భూములను నిషేదిత జాబితాలో చేర్చడాన్ని తీవ్రంగా పరిగణించాలని అందుకు బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. 15 రోజుల్లో 185 మంది పట్టా దారుల సమస్యలను పరిష్కరిస్తామని ఆర్డీవో శ్రీనివాసులు రైతులకు హామీ ఇచ్చారు. రైల్వేలైన్ భూసేకరణ సమస్యను సైతం త్వరలో పరిష్కరించనున్నట్లు ఆయన రైతులకు హామీ ఇచ్చారు. ప్రజావాణిలో ఆర్డీవోకు పిర్యాదు చేసిన వారిలో బుస్సా కనకరావు, బిజేపి రామయ్య, తోకల వెంకటేశ్వర్లు, రెళ్ల ఉప్మారావు, పసుపులేటి రామారావు, నరాలశెట్టి నర్సింహరావు, రామ్మూర్తి పాల్గొన్నారు.

## సైమ ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షురాలిగా నవ్య రెడ్డి నియామకం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : సౌత్ ఇండియా మీడియా అసోసియేషన్(సై)అంతర్జాతీయ ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షురాలిగా అట్లాంటాకు చెందిన ప్రముఖ ప్రవాస భారతీయురాలు,తెలంగాణలోని నల్లగొండ జిల్లా వాస్తవ్యులు గోలి నవ్య రెడ్డి నియమితులయ్యారు. అమెరికాలోని అట్లాంటా నగరంలో ఆదివారం ఘనంగా జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో "సైమ" ఫౌండర్ ప్రెసిడెంట్ నకిరేకంటి స్వామి ఆమెకు అధికారికంగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండర్ ప్రెసిడెంట్ నకిరేకంటి స్వామి మాట్లాడుతూ సైమ కార్యకలాపాలను ప్రపంచవ్యాప్తంగా విస్తరించడమే ప్రధాన లక్ష్యంగా ఈ ఎన్ఆర్ఐ సెల్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.నవ్య రెడ్డి నేతృత్వంలో ఈ విభాగం అంతర్జాతీయ స్థాయిలో బలోపేతం అవుతుందని, ఆమె తన వృత్తిపరమైన అనుభవంతో బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.తమపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతలను అప్పగించినందుకు గోలి నవ్య రెడ్డి సైమ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అమెరికాలోని పలువురు ప్రవాస భారతీయులు, ప్రముఖులు, మీడియా ప్రతినిధులు పాల్గొని నవ్య రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి




**ప్రజాపక్షం/గరిడేపల్లి:** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డిజీల్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన డిజిల్, గ్యాస్, పెట్రోల్ ధరలకు నిరసనగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్ బండలతో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యే వరకు కూడా పెట్రోల్, డిజిల్ గ్యాస్ ధరలను అమాంతం పెంచడం సరికాదన్నారు. నిత్యావసర ధరలు పెరిగి ప్రజలు ఆర్థికంగా సతమతమవుతున్నారని ఈ పరిస్థితుల్లో వంట గ్యాస్ ధర, పెట్రోల్, డిజిల్ ధరలను పెంచిప్రజలను ఇంకొంచె ఆర్థికంగా అణిచివేతకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, త్రిపురం సుధాకర్‌రెడ్డి, యడ్ల అంజిరెడ్డి, వెంకటరెడ్డి, నబీసాబ్, భద్రయ్య పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా తీవ్ర ఇబ్బందులు



**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలంలో ఉపాధి హామీ పనులు జోరుగా కొనసాగుతున్నప్పటికి పనులు చేస్తున్న వారికి ఎన్ఎంఎంఎస్ యాప్ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో కొన్ని చోట్ల నెట్‌వర్క్ ప్రాబ్లమ్ ఉండడంతో పనులు అయిపోయిన తర్వాత ఫోటో నిబంధనలతో అంతరాయం కలుగుతుందని ఉపాధి హామీ కూలీలు చెబుతున్నారు. ఫోటో నమోదు ఆలస్యం అయితే డబ్బులు కొల్పోతామని భయాందోళనలతో ఉపాధి హామీ కూలీలు ఉన్నారు. మండలంలోని చిత్రియాల గ్రామంలో నెట్‌వర్క్ సమస్య వలన ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తక్షణమే అధికారులు పర్యవేక్షించి ఉపాధి హామీ పనులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయొద్దు

**ప్రజాపక్షం/రామన్నపేట** : బోగారం మార్కెట్లో వడ్లకొనుగోలు సోమవారం వరకు సజావుగా సాగుతూ ఉంది. దాదాపు 17 లారీల ధాన్యం కొనుగోలు జరగగా సుమారు 14000 పైచిలుకు బస్తాల ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు పంపడం జరిగింది. ఇప్పటి వరకు దాదాపు 50 శాతం ధాన్యం కొనుగోలు చేయగా 11లారీల ధాన్యానికి సంబంధించి డబ్బులు రైతుల అకౌంట్లో పడగా ఇంకా 4 లారీల ధాన్యానికి ఓటీపిలు అయిపోగా అవి రెండు మూడు రోజుల్లో రైతుల అకౌంట్లో పడడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇంకా 2 లారీల ధాన్యం మిల్లుకు చేరిన దశలో ఉన్నాయి. వడ్ల మా ర్కెట్లో వడ్ల కొనుగోలు సజావుగా సాగుతున్న కూడా కొంతమంది ప్రతిపక్ష పార్టీ వ్యక్తులు రాజకీయ లబ్ధికోసం రాజకీయ మెప్పుకోసం భోగారం ఐకేపి సెంటర్ కొనుగోళ్లపై అవగాహన లేకుండా వాస్తవాలు తెలుసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేసే విధంగా, రైతులను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయడం మానుకోవాలి అని కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ గంపల రామచంద్రారెడ్డి ఘాటుగా విమర్శించారు.

## ఎపిసెట్‌లో ఎన్ఆర్ఎస్ విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/కోదాడ:** ఆదివారం ప్రకటించిన ఎపి సెట్ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన ఎన్ఆర్ఎస్ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబర్చి అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన శ్రీశశి 1858 ర్యాంకు సాధించగా, పొనగండ్ల పల్లవి 2341 ర్యాంకు, లక్కం రక్షిత 3130, పొందూరు అమృత సుదావర్షిణి 4849 ర్యాంకులు సాధించినట్లు కళాశాల చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి తెలిపారు. వీరుగాక మరో ఆరుగురు విద్యార్థులు 20వేల లోపు ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. డైరెక్టర్ మనోహర్‌రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ గంథం వెంకటరమణ, అకాడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావిలో పడి మహిళ గల్లంతు



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** వ్యవసాయ బావిలో పడి మహిళ గల్లంతైన సంఘటన సోమవారం నేరేడుచర్ల పట్టణంలో చోటు చేసుకుంది. ఎస్ఐ సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి జిల్లా గోపాల్‌నపేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన నక్కా భాగ్యలక్ష్మి , భర్త మొగిలయ్య కలిసి నెలరోజుల క్రితం గొర్రెలను మేపడానికి ఇక్కడకు వచ్చారని, గొర్రెలను మేపే క్రమంలో సోమవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో కమలానగర్ గ్రామ శివారులో గల పొరెడ్డి వెంకటనారాయణరెడ్డి వ్యవసాయ బావిలో మంచినీటి కోసం వెళ్లి ప్రమాదవశాత్తు జారీ పడిపోయిందన్నారు. ఆమె భర్త మొగిలయ్య చూసి పోలీసులకు సమాచారం అందించగా, కేసు నమోదు చేసుకుని వెంటనే రెస్క్యూ టీమ్, గజ ఈతగాళ్ల సహాయంతో మహిళ ఆచూకి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

## నూతన ఎస్ఐగా సతీష్ బాధ్యతలు

**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న జి.ముత్తయ్యను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఉత్తర్వులు జారీ చేశారు.ఆయనను నల్లగొండ రిజర్వ్‌కు అటాచ్ చేసారు.అదే సమయంలో దేవరకొండ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ కస్తూరి సతీష్‌ను నాగార్జునసాగర్,విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేస్తూ నూతన ఎస్ఐగా బాధ్యతలు అప్పగించారు.ప్రజా ప్రయోజనం, పరిపాలనా కారణాల దృష్ట్యా ఈ బదిలీలు చేపట్టినట్లు ఎస్‌పి తెలిపారు.



## ఉపాధి కూలీ మృతి

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** ఉపాధి హామీ కూలీకి వెళ్ళిన మహిళ ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని మాచారం గ్రామంలో చోటుచేసుకుంది. తోటి కూలీలు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చిత్రం ఎల్లమ్మ ఉపాధి హామీ కూలీకి వెళ్ళి మస్టర్ అటెండెన్స్ వేస్తుండగా ఆమె ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో తోటి కూలీలు, సిబ్బంది వెంటనే స్పందించి ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలోనే ఆమె మృతి చెందిందని తెలిపారు. సంఘటనా స్థలాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ. జానయ్య, సహాయ కార్యక్రమ అధికారి రవి, ఆర్ఐ అజీజ్ ఉన్నిసా, గ్రామ సర్పంచ్ ఇటికల శ్రీనులు సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. మృతురాలి కుటుంబానికి ఉపాధి హామీ నిబంధనల ప్రకారం ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను గ్రామస్తులు కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** పోలీసులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిఎస్‌పి ప్రసన్న కుమార్ తెలిపారు. సోమవారం పట్టణంలోని డిఎస్‌పి కార్యాలయంలో పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి బాధితులతో మాట్లాడారు. సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని చెప్పారు.

## సత్వరమే పరిష్కరించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** బాధితుల ఇచ్చిన ఫిర్యాదులపై సత్వరమే చట్టపరంగా పరిష్కరించాలని జిల్లా ఎస్‌పి కె. నరసింహ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్ డే సందర్భంగా బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన బాధితుల సమస్యలను విని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, వారి సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలనే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు.



## అంకితభావంతో పనిచేస్తున్న ట్రాఫిక్ పోలీసులు




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రజలు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకునేందుకు ట్రాఫిక్ పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నారని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు. వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజల రాకపోకలను నియంత్రిస్తూ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి ఉపశమనం కలిగించే ఉద్దేశంతో టి ఎస్ జి ఆర్ ఈఏ జిల్లా సంఘం సహకారంతో నల్లగొండ జిల్లా జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ చేతుల మీదుగా ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి వాటర్ బాటిల్స్, క్యాప్స్, గ్లూకోజ్ పౌడర్, ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించేందుకు క్లాత్ బ్యాగులు సుమారు తదితర సామగ్రిని అందజేశారు.ఈకార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య,జి.దామోదర్ రెడ్డి,జి.వెంకట్ రెడ్డి,జి.నారాయణ రెడ్డి,కె.యుగేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు ఆంజనేయులు,కృష్ణయ్య,సిహెచ్ యాదగిరి, ఆర్థిక కార్యదర్శి,ఎం.శంకర్ రెడ్డి,ప్రచార కార్యదర్శి,మండల కార్యదర్శి వాసుదేవ్,కె.రామలింగం,రమేష్,కోర్ కమిటీ ఛైర్మెన్, రామనాథం,పుల్లయ్య పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణికి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును అధికారులు వెంటనే పరిశీలించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తున్నందున అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు.ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణిలో అందిన వినతులను నిర్లక్ష్యం చేయకుండా నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని తెలిపారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా అందేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.ప్రజావాణిలో వచ్చిన మొత్తం దరఖాస్తులు 89,కాగా రెవిన్యూ శాఖకు 29 రాగా, తక్కిన 60 ఇతర శాఖలకు చెందినవి వచ్చాయి.జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి పిడి రాజకుమార్, జిల్లా అధికారులు హాజరయ్యారు.

## ఎన్‌సిసి క్యాడెట్లకు వారం రోజులపాటు శిక్షణ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఎన్‌సిసి 31వ బెటాలియన్ నల్లగొండ ఆధ్వర్యంలో నిర్వహించనున్న యువ ఆపద్ ధ" వాలంటీర్ల శిక్షణ కార్యక్రమానికి మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆతిథ్యం ఇవ్వనుంది. నేటి నుంచి ప్రారంభమయ్యే ఈ శిక్షణ కార్యక్రమం వారం రోజులపాటు కొనసాగనుంది.ఈ సందర్భంగా విపత్తుల నిర్వహణలో ఎన్సీసీ క్యాడెట్ల పాత్ర,అత్యవసర పరిస్థితుల్లో సమాజాన్ని సమాయత్తం చేయడానికి అవసరమైన నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న 300 మంది ఎన్సీసీ క్యాడెట్లతో పాటు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్, ఇంటిగ్రేటెడ్ ఫార్మసీ విభాగాలకు చెందిన 50 మంది క్యాడెట్లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.శిక్షణ కార్యక్రమానికి సహకరించి విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించిన ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డిలకు 31వ బెటాలియన్ అధికారులు టీఎం లక్షారెడ్డి, కళ్ళం శ్రీధర్ రావు కృతజ్ఞతలు తెలిపారు.సుబేదార్ మేజర్ మాధవరావు,ఆర్మీ ఆఫీసర్ కొమ్ము మల్లయ్య ఎన్‌సిసి ఆఫీసర్ డాక్టర్ మశ్చీందర్ పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

## ఎరుపంటే మాకెంతో ఇష్టం..!

### శ్రమజీవుల రక్తపు చుక్కల నుంచి పుట్టిందే ఎరుపు

### ఎర్రచొక్కాపై అభిమానం పంచుకున్న వేముల వీరేశం -పుష్ప



**ప్రజాపక్షం/నకిరేకల్:** ఎరుపు రంగుతో తమకున్న అనుబంధాన్ని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం,ఆయన సతీమణి పుష్ప ఆత్మీయంగా గుర్తు చేసుకున్నారు. వీరేశం ధరించిన ఎర్రటి టీషర్ట్‌ను చూపిస్తూ ఆమె సోషల్ మీడియాలో పోస్టు చేసిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ టీషర్ట్‌ను లండన్‌లో తీసుకొచ్చారు.ఈ రెడ్ కలర్ అంటే మాకు ఇద్దరికీ ఎంతో ఇష్టం.మా ఇద్దరిలో ఎవరు వేసుకున్నా బాగుంటుంది ఈఎరుపు రంగు శ్రమజీవుల రక్తపు చుక్కల నుంచి వచ్చింది. చిహ్నం గా నిలిచింది అంటూ ఆమె పేర్కొన్నారు.విద్యార్థి దశ నుంచే వామపక్ష ఉద్యమాలతో మమేకమైన వేముల వీరేశం పుష్ప దంపతులు, ఆ నీడలో సాగిన తమ ఉద్యమ ప్రస్థానపు జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. దంపతుల మధ్య ఉన్న ఆప్యాయతతో పాటు ఎరుపు రంగుపై వారి అభిమానం నెటిజన్లను ఆకట్టుకుంటోంది.ఒక్క రోజైనా ఒక్కసారైనా కమ్యూనిస్టుగా బ్రతుకు నేస్తమా..ఆ గొప్ప నీకు తెలుస్తుంది నేస్తమా..అనే ఉద్యమ గీతాన్ని పలువురు నెటిజన్లు ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు.ఎర్రజెండాను చూసినా,ఉద్యమ గీతాలు విన్నా ఉత్సాహం, ఉత్తేజం,స్ఫూర్తి కలుగుతాయని సోషల్ మీడియాలో కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి.పార్టీలకు అతీతంగా ఎర్రజెండా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత

**ప్రజాపక్షం/త్రిపురారం :** యోగాతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎంపీడీవో విజయ్ కుమార్ అన్నారు.సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రాణాలికలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో ముందు యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు యోగ ఆసనాలు అభ్యసించారు. అనంతరం అధికారులు,ప్రజా ప్రతినిధులతో కలిసి ఎన్ఎస్‌పిక్యాంపు నుండి ప్రధాన సెంటర్ వరకు 2కె రన్ నిర్వహించారు.ప్రధాన సెంటర్ లో జాతీయ గీతాల ఆలపించారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ రవి నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు ముడిమల్ల బుచ్చిరెడ్డి,మాజీ ఎంపీపీ సలహాదారుడు శ్రీనివాసరెడ్డి,స్థానిక సర్పంచ్ బైరం లక్ష్మీ కృష్ణ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మిపాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి

**ప్రజాపక్షం/గుండాల;** ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ బొడ్డుపల్లి రేణుక అన్నారు. సోమవారం గుండాల మండల పరిధిలోని వెల్మజాల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని తల్లితండ్రులను కోరారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన నాణ్యమైన విద్య లభిస్తుందని, ఉత్తమమైన ఉపాధ్యాయులచే ఉన్నత స్థాయిలో విద్యను విద్యార్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలలో చదువుతో పాటు, క్రీడలలో రాణించేందుకు వీలుగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు బదులు ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆమె సూచించారు.

## కరెంట్ షాక్‌తో వార్డు సభ్యుడి మృతి

**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామంలో కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వెల్మజాల గ్రామానికి చెందిన కనగంటి దేవరాజ్ భార్య మంజుల సోమవారం కావడంతో ఇంట్లో బండలు కడుతున్న సమయంలో మోటార్ వైర్ తొలగించే క్రమంలో వైర్ కట్ అయిన చోట చేయి తగలడంతో ఒక్కసారిగా కరెంట్ షాక్ తగిలి కింద పడడంతో మంజుల కుమారుడు గమనించి భర్త దేవరాజ్‌కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా హుటాహుటిన ఇంటికి వచ్చిన భర్త దేవరాజ్ మోత్కుర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిశీలించి అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. కనగంటి మంజుల గ్రామంలోని ఐదవ వార్డు సభ్యురాలిగా కొనసాగుతుండగా ఆమెకు ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. మంజుల మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. భర్త దేవరాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శోభన్‌బాబు తెలిపారు.

## ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష పదవికి ఆరుగురు పోటీ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష పదవి పోటీలో ఆరుగురు ఉన్నట్లు ఎన్నికల అధికారి గుండా రమేష్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధ్యక్ష పదవికి 11 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, సోమవారం వారిలో ఐదుగురు ఉపసంహరణ చేసుకున్నట్లు వివరించారు. అధ్యక్ష పదవి పోటీలో బెలిదె శ్రీనివాసులు, కలకోట లక్ష్మయ్య, బిక్కుమల్ల ఉపేందర్, కుక్కడపు శ్రీనివాస్, మీలా వంశీ, మిట్టపల్లి రమేష్‌లు ఉన్నట్లు చెప్పారు. ఈనెల 31న స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. మీలా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యోగ 2కె రన్ యూత్ వారోత్సవాలు

**ప్రజాపక్షం/నాంపల్లి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళి99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం నాంపల్లి మండలం పెద్దాపురం మోడల్ స్కూల్ నందు యోగా 2కె రన్ యూత్ వారోత్సవాలు నిర్వహించారు. యువతే దేశానికి ఆదర్శం,ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో యువతి యువకులు విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో నాంపల్లి ఎంపీడీవో రామకృష్ణ శర్మ, ఎంఈఓ మల్లికార్జునరావు,గ్రామ సర్పంచ్ పల్లె వెంకటేష్,నాంపల్లి సర్పంచ్ నక్క చంద్రశేఖర్,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి,పంచాయితీ కార్యదర్శిలు,ఉపాధ్యాయులు,గ్రామస్తులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో తెలపాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** డివిజన్ స్థాయిలో ఉన్న సమస్యలను ప్రజలు ప్రజావాణిలో తెలపాలని ఆర్డీవో రమణారెడ్డి కోరారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రమణారెడ్డి పర్యవేక్షణలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలకు చెందిన నలుగురు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అధికారులకు దరఖాస్తులు చేసుకున్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్యాలయ పరిపాలన అధికారి బి.శ్రీనివాస్‌శర్మ, తహసీల్దార్ పి.శ్రీనివాస్, సీడీపీవో మమత, ఇన్‌చార్జి ఏడీఏ రుషేంద్రమణి, ఆయా శాఖల అధికారులు శ్రీనివాస్, అహ్మదుల్లా, నవీన్, జాని, గులాంఅలీలు పాల్గొన్నారు.

## మేరు సంఘం నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణ మేరు సంఘం నూతన కమిటీని పట్టణంలోని బంగారు గడ్డ మేరు సంఘం భవనంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి మేరు కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాడపల్లి మాధవ్, సంఘం రాష్ట్ర జేఏసీ అధ్యక్షుడు దికొండ ప్రకాశ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మేరు సంఘం నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా దీకొండ ప్రసాద్, సింగ్ కృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా దీకొండ ప్రసాద్ మాట్లాడుతూ పట్టణ మేరు కులస్థుల సమస్యల పరిష్కారానికి, సంఘం బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. మేరు కులస్థులను బీసీ డీ నుంచి బీసీఏకు మార్చేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానన్నారు. కార్యక్రమంలో గుంటి శివయ్య, తాళ్ల వసంతం, సింగు రామయ్య, సుధాకర్, వెంకన్న, వేణు, లింగయ్య, శివ, చంద్రకళ, సంధ్య, లత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌డిఒను కలిసిన బార్ అసోసియేషన్ ప్రతినిధులు




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఇటీవల మిర్యాలగూడ ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.రమణారెడ్డిని సోమవారం మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ప్రతినిధులు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలను అందించి శాలువాతో సన్మానించారు. ఆర్డీవోను కలిసిన వారిలో జనరల్ సెక్రటరీ జంగిలి ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు ఈసరం కరుణాకర్, జాయింట్ సెక్రటరీ రాయారావు భాస్కర్, కోశాధికారి రెడ్డిపల్లి సైదులు పాల్గొన్నారు.

## లక్ష్మమ్మ మృతి తీరనిలోటు

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** లక్ష్మమ్మ మృతి ఆ కుటుంబానికి తీరని లోటని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి రాజేష్ అన్నారు. మండలంలోని చీదెళ్ల గ్రామంలో దేవాలయ కమిటీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రణబోతు శ్రీనివాస్‌రెడ్డి తల్లి రణబోతు లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందారు. సోమవారం ఆమె నివాసంలో లక్ష్మమ్మ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబానికి సంతాపం తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లం కొండ శ్రీరాములు, నాయకులు రంగారెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## సాధారణ నిధులు వినియోగించుకునే వెసులుబాటు కల్పించాలి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** గ్రామ పంచాయితి సాధారణ నిధులు' ప్రత్యేక బ్యాంకు ఖాతాలో జమ చేసి వినియోగించుకునే వెసులుబాటు కల్పించాలని భువనగిరి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జక్కా రాఘవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. గ్రామ పంచాయితీలకు సంబంధించిన సాధారణ నిధులు ఎస్‌టిఒలో జమ చేయడం జరుగుతుంది, కాని ఎప్పుడు ఫ్రిజింగ్లో ఉండటం వలన నిత్య అవసరాలు అనగా ట్రాక్టర్ డీజిల్, వంచి నీటి పైపులైన్ల నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల నిర్వాహణ వంటి అత్యవసర పనులకు కూడా సాధారణ నిధులు వినియోగించుకునే అవకాశం లేక పోవడం వలన అయా గ్రామాల సర్పంచులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కావున మున్సిపాలిటీల మాధరి గ్రామ పంచాయితీలకు కూడా ప్రత్యేక బ్యాంకు ఖాతాల్లో జమ చేసి వినియోగించుకునే వెసులుబాటు కల్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జనగాం పాండు, అతికం అరుణ, నీల శిరీష, ఓంప్రకాశ్ గౌడ్, ర్యాకల సంతోష్ శ్రీనివాస్, కాటిక జంగయ్య యాదవ్, పడాల వెంకటేష్, కంకల లలితకిష్టయ్య, గోదా రమాదేవి శ్రీనివాస్ గౌడ్, నాగెల్లి గిరిజా రమేష్ గౌడ్, కొండూరు దనమ్మ, కొమ్మగాని మనోరమ నర్సింహ గౌడ్, కాశపాక శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పట్టించుకోకుండా రాజకీయాలు



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డు లోనీ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయాలు చేస్తున్నారనీ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ ఆరోపించారు. మార్కెట్ యార్డ్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడుతూ అధికారంలో ఉండి కూడా రైతుల సమస్యలను పట్టించుకోకుండా రైతుల పక్షాన మాట్లాడిన మాపైన నిందలు వేయటం మానుకోవాలన్నారు. ఆదివారం రోజు లారీలు వస్తాయ హమలి కూలీలకు సెలవు దినం అని అంటు న్న, మార్కెట్ యార్డు కి వచ్చే లారీలు కనిపించటం లేదా అని ప్రశ్నించారు.మార్కెట్ ప్రారంభించి 40 రోజులు దాటినా ఇప్పటికి 130 మంది రైతులకు 30 పైన రైతులవి 24 లారీల లోడ్ అయిపోయింది. ఆదివారం హమలి కూలీల సెలవు అని కూడా తెలియదా సర్పంచ్ కి అని విమర్శ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు బయట వేరే మిల్లుల నుండి బీహార్ అమలిలతో మన మార్కెట్ యార్డుకి వద్దు లోడ్ చేసిన లారీలు ఎన్ని వచ్చాయో మీకు తెలుసా,ఎమ్మెల్యే కి చెప్పి కొనుగోలు వేగవంతం చేయాలని,రాజకీయ విమర్శలు చేయకుండా ధాన్యం కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు బొబ్బలి ఇంద్రారెడ్డి, ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, రైతులు ఎలాగందుల మల్లయ్య, గుండెబోయిన సత్తయ్య, నాతి రాజు పాల్గొన్నారు.

## సమ్మె నోటీసు అందజేత



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఈ ఫార్మసీ నోటిఫికేషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరుతూ ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్, తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన చేపట్టనున్న ఒక్క రోజు మెడికల్ షాప్‌ల బంద్‌కు సంబంధించిన సమ్మె నోటీసును సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు అసోసియేషన్ నాయకులు అందజేశారు. అనంతరం అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ అక్రమ ఈ ఫార్మసీల వల్ల ప్రజా ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదము ఉందన్నారు. కోవిడ్ కాలంలో జారీ చేసిన తాత్కాలిక నోటిఫికేషన్ జి ఎస్ఆర్ 220 ఈ ను వెంటనే ఉపసంహరణ చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఫార్మసీలకు సంబంధించి జిఎస్ఆర్ 817 ఈ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని కోరారు. అలాగే కార్పోరేట్ సంస్థల అనైతిక డిస్కౌంట్లను అరికట్టేందుకు లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. పెద్ద కార్పోరేట్ సంస్థల వల్ల చిన్న కెమిస్ట్‌లకు అన్యాయం జరుగుతుందన్నారు. ఇది ఒక వ్యాపార సమస్యగా చూడవద్దని ప్రజల ఆరోగ్య భద్రతకు సంబంధించినదిగా గుర్తించాలని కోరారు. ఈ ఒక్క రోజు బంద్‌కు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు యామ ప్రభాకర్, ఫార్మాసిటికల్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ముశం హరిప్రసాద్, గోపగాని గిరి గౌడ్, గుండా శ్రీనివాస్, చందన లింగయ్య, కర్నాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## చెరువులను నింపేందుకు శాశ్వత ప్రణాళికలు



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామం నుండి వెళ్తున్న కొండపోచమ్మ సాగర్ కాలువలను సోమవారం నీటిపారుదల శాఖ అధికారులు డిఈ నాగరాజు, ఏఈ లావణ్య పరిశీలించారు. ఈ సందర్భంగా వారు కొండాపూర్ గ్రామం నుండి కాలినడకన తిరుగుతూ తిరుమలాపూర్ గ్రామం చెరువు వరకు పరిశీలించారు. కొండాపూర్ తిరుమలాపూర్, వీరారెడ్డిపల్లి గ్రామాల చెరువులను కాల్వల ద్వారానే నీటిని నింపేందుకు శాశ్వత ప్రణాళికలను తయారు చేసి, చెరువులను నీటితో నింపి, ఇక్కడి ప్రాంతానికి రైతులకు సాగు నీటినీ అందించేందుకు శాశ్వత ప్రణాళికాలు తయారు చేస్తున్నామని తెలిపారు. వారివెంట వర్క్ ఇన్స్పెక్టర్ రవికాంత్, తిరుమలాపూర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వంగ నారాయణ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, సీనియర్ నాయకులు దొనికెన వెంకటేష్ యాదవ్‌లు ఉన్నారు.



## రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ఆశావర్కర్లకు నెలకు రూ.18 వేల ఫిక్స్ వేతనం అమలు చేసి,పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని సీఐటీయూ నాయకులు సోమవారం నకిరేకల్ పట్టణంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశంకు సోమవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు లకపాక రాజు, జిల్లా కార్యదర్శి పెంజర్ల సైదులు,ఆశా వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి వెంకటమ్మ మాట్లాడుతూ ఆశా వర్కర్లు గ్రామీణ ఆరోగ్య సేవల్లో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ తగిన వేతనాలు, సౌకర్యాలు లభించడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో సీఐటీయూ కట్టంగూరు మండల కన్వీనర్ చెరుకు జానకి,రేణుక,శోభ,పుష్పాంజలి,నవనీత,విజయ,సుజాత,సంతోష,రామకృష్ణ,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## చౌడమ్మ తల్లి లింగమంతుల స్వామి చల్లంగా చూడాలి



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** చౌడమ్మ తల్లి లింగమంతుల స్వామి ప్రజలను చల్లంగా చూడాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం మండల కేంద్రంలోని యాదవ సోదరుల ఆరాధ్యదైవాలు చౌడమ్మ తల్లి లింగమంతుల స్వామి జాతరకు హాజరై ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి అమ్మవార్ల దీవెనలతో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. అనంతరం డోల్ వాయించి అలరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్ రావు, డిసిసి ప్రధాన కార్యదర్శి పిన్నెని కోటేశ్వరరావు, నాయకులు అనిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## మండల అభివృద్ధి కోసం కృషి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి ఎంపిడీవోగా చిలుకూరి శ్రీనివాస్ సుమారు రెండున్నర సంవత్సరాల కాలంలో మండల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని డిఆర్డిఒ టి.నాగిరెడ్డి అన్నారు. సోమవారం భువనగిరి ఎంపిడీవో కార్యాలయంలో ఎంపిడీవోగా పనిచేసి ప్రమోషన్ డిప్యూటీ జెడ్పి సీఈవోగా వెళ్లిన చిలుకూరి శ్రీనివాస్ వీడుకోలు ఆత్మీయ సన్మాన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎన్.శోభారాణి, టిఎన్జీవో జేఏసీ చైర్మన్ మందాడి ఉపేందర్ రెడ్డి, అడిషనల్ డిఆర్డిఒ సురేష్, రాష్ట్ర పంచాయతీరాజ్ మినిస్ట్రీ రియల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, యాదాద్రి జిల్లా ఎంపిడీవోల సంఘం అధ్యక్షులు వై.శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యం

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో సోమవారం నిర్వహించిన యోగ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి పాల్గొన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి సర్పంచ్ యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, స్థానిక పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** మనిషి నిత్య జీవితంలో ఒత్తిళ్లకు లోను కాకుండా ఉండాలంటే యోగ తోనే సంపూర్ణ ఆరోగ్యం అని గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా యోగ ఆసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ నిత్యజీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించడానికి శరీరక దృఢత్వానికి యోగ ఎంతో అవసరం అన్నారు. యోగ అనంతరం గ్రామంలో అభివృద్ధి పనులను పరిశీలించడానికి పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోలి నరసింహారెడ్డి, వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్ష్మి రవీందర్, వరలక్ష్మి మహేష్ గౌడ్, సోమ శివకుమార్, శ్రీశైలం, పిట్టల శ్యామల, బురీ సుదర్శన్ పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ముగిసిన గంగమ్మ జాతర

**ప్రజాపక్షం/వేములపల్లి:** మండలంలోని అన్నపరెడ్డిగూడెం లో యాదవుల కులదైవం గంగమ్మ జాతరను సోమవారం భక్తి శ్రద్దలతో ప్రశాంతంగా జరుపుకున్నారు.యాదవల పెద్దగొల్ల చల్ల వెంకన్న జాతరకు అన్ని ఏర్పాట్లను చేసి కులమతలకు అతీతంగా ఈజాతరను జరిపేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు సోమవారం తెల్లవారుజామున యాదవ కుల పెద్దల సమక్షంలో అమ్మవారికి బోనాలను సమర్పించి అత్యంత వైభవంగా సంబరాలు జరుపుకుంటూ ముగించారు.ఈకార్యక్రమంలో గంగమ్మ తల్లి జాతర నిర్వాహణ కమిటీ చల్లభట్ల అంజి నన్నెబోయిన మోహన్,రావుల సైదులు,చల్ల నాగయ్య,సర్పంచ్ చల్ల శ్రీనివాస్,ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,మాజీ సర్పంచ్ బత్తుల కృష్ణయ్యలతో పాటు గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతుల ధర్నా



**ప్రజాపక్షం/మర్రిగూడ:** ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయాలని మర్రిగూడ చౌరస్తాలో రైతులు మెరుపు ధర్నాకు దిగారు. ధర్నా చేసిన రైతులకు పలు రాజకీయ పార్టీల నాయకులు మద్దతు తెలుపుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.వారు మాట్లాడుతూ నెలల తరబడి కల్లాలలో ధాన్యం ఉందని, ప్రభుత్వం కొనుగోలు చేయలేక ఏదో ఒక సాకుతో కపట నాటకం ఆడుతోందని తీవ్ర విమర్శలు చేశారు.

## ఎస్ఐగా రాంబాబు నియామకం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వోగా విధులు నిర్వహిస్తున్న బి.రాంబాబును పోలీస్ స్టేషన్ ఎస్ఐగా నియమిస్తూ ఉన్నతాధికారులు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఇప్పటివరకు మర్రిగూడ ఎస్సైగా పనిచేసిన ఎం.కృష్ణారెడ్డిని వీఆర్‌కు అటాచ్ చేసినట్లు సమాచారం. కొత్త ఎస్సైగా బాధ్యతలు స్వీకరించనున్న రాంబాబు గతంలో వివిధ ప్రాంతాల్లో సమర్ధవంతంగా విధులు నిర్వహించి మంచి గుర్తింపు పొందారు.

# కొనుగోలు చేపట్టకపోతే రైతులతో ధర్నా నిర్వహిస్తాం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** గత మాసం రోజులుగా ఐకెపి, పిఏసిఎస్ సెంటర్లలో ధాన్యం ఆరబోసి రైతులు అనేక ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వెంటనే కాంట వేసి మిల్లులకు తరలించాలని మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఐకెపి సెంటర్లను పరిశీలించి రైతులతో మాట్లాడారు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మాటల వరకే పరిమితమైందని రైతుల సమస్యలను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రాబోవు రోజుల్లో వర్షాలు పడితే రైతుల వరి ధాన్యం తడిసి ముద్దయి అవకాశం ఉందని ఇప్పటికైనా ఉన్నత అధికారులు వెంటనే కాంటలు వేయించి ధాన్యాన్ని మిల్లులకు తరలించకపోతే రైతుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, రైతు సంఘం కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, గాదె నరేందర్ రెడ్డి, మల్లగారి శ్రీనివాస్ గుప్తా, మంచాల రవికుమార్, జక్కి నరేష్, దేవరపల్లి పృథ్వీ రాజ్, డి.శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులందరిని గుర్తించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి తగిన గుర్తింపు ఇచ్చి ప్రోత్సహించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు డాక్టర్ రాజు, మారం శ్రీనివాస్, తాళ్లపల్లి రవి, మాలోతు దశరధనాయక్‌లు కోరారు. సోమవారం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద వారుమాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు, అద్దంకి దయాకర్, రాములునాయక్‌ల ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు కారకులైన ఉద్యమకారులందరిని గుర్తించి వారికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ప్రభుత్వ ఉద్యోగం అందించాలన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, మాడుగుల శ్రీనివాస్, దారం మల్లేష్‌యాదవ్, నకిరేకంటి కిరణ్‌కుమార్, పాండురంగయ్య, ఇక్బాల్, వీటీ,వెంకటేష్, రేపాల పురుషోత్తం, అస్లాం, సైదులు, సత్యనారాయణ, విజయ్‌కుమార్, కృష్ణమూర్తి, శ్రీరాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలించడమే మా ఆనవాయితీ



**ప్రజాపక్షం/డిండి;** ఇసుక తరలింపు విషయంలో ప్రభుత్వ నిబంధనలు మాకేం పట్టవు రూల్స్ గీల్స్ జాంతానై ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలించి అక్రమ సంపాదనే మా ఆనవాయితీ అన్నట్లుగా మండలంలోని గోనబోయినపల్లి గ్రామానికి చెందిన ఇసుక ట్రాక్టర్‌ల యజమాన్యాల తీరు స్పష్టంగా కనబడుతుంది. ఎన్ని సార్లు పట్టుబడినా నయానో బయానో ఏదో రకంగా విడిపించుకొని మళ్ళీ అదే తంతుగా ఇసుకను తరలిస్తున్నారు. అధికారులు, పోలీసులు ఎన్ని సార్లు అవగాహన కల్పించినా ఇసుక అక్రమార్కుల తీరు మారడం లేదు. సోమవారం డిండి మండలంలోని గోనబోయినపల్లి గ్రామానికి చెందిన రెండు ఇసుక ట్రాక్టర్లు దుందుభి వాగు నుండి అక్రమంగాఇ ఇసుక తరలించడంతో నమ్మదగిన సమాచారం మేరకు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు డిండి ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు. డిండి మండల ప్రజలు అందరూ తమ అవసరాల కోసం ఇసుకను వావిల్‌కోల్ లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మన ఇసుక వాహనం యాప్‌లో బుక్ చేసుకొని తక్కువ ధరకు ఇసుక పొందాలని సూచించారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలుంటాయని ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు.

# ఫిట్ ఆక్టివ్ తెలంగాణలో భాగంగా యోగా ,2కె రన్

**ప్రజాపక్షం/దేవరకొండ;** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం ఫిట్ ఆక్టివ్ తెలంగాణ ప్రోగ్రాంలో భాగంగా యోగా మరియు 2కే రన్‌ను దేవరకొండ మున్సిపల్ మరియు మండల పరిధిలో నిర్వహించడం జరిగింది. దేవరకొండ ఖిల్లా పార్కు నుండి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు 2కే రన్ నిర్వహించారు. అందులో భాగంగా దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్, మున్సిపల్, మండల పరిధిలోని వివిధ అధికారులు యూత్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, ఎంపిడివో డానియల్, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్‌విటి, సిడిపివో చంద్రకళ, ఎంఈవో మాతృనాయక్, ఎంఈవో రవి, అంజయ్య, నర్సింహా, పిడిలు చంద్రయ్య, రంగనాయక్, తస్లీమ్, ఈద్దయ్య, సర్పంచ్ భీముడు పాల్గొన్నారు.





## 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక

**ప్రజాపక్షం/వేములపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా 2కే రన్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అధికారి జితేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి వేములపల్లి సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్ మాట్లాడుతూ యోగా మానవ ఆరోగ్యానికి మానసిక ప్రశాంతతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. శెట్టిపాలెం సర్పంచ్ పెద్దపంగ సైదులు మాట్లాడుతూ యువతలో ఆరోగ్యవంతమైన చైతన్యం క్రమశిక్షణ తదితర అంశాలపై అవగాహనకు యోగ ఉపయోగపడుతుందని అన్నారు.అనంతరం టూకే రన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గజ కంటి శ్రవణ్ కుమార్, కట్కూరి రామిరెడ్డి,ఉపసర్పంచ్ మల్లయ్య యాదవ్,మండల పార్టీ అధ్యక్షుడు మాలికాంతారెడ్డి పాల్గొన్నారు.

## రైతులను తప్పుతోవ పట్టించే వారిపై చర్య తీసుకోవాలి



**ప్రజాపక్షం/రామన్నపేట :** ప్రభుత్వ అధికారుల పనితీరును కించపరిచేలా ఇంద్రపాలనగరం గ్రామ సర్పంచ్ మరియు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐకేపీ, పిఎసిఎస్ వద్ద కొనుగోలు కేంద్రాలపై తప్పుడు ఆరోపణలు చేస్తూ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంపై దుష్ప్రచారం చేస్తూ అసభ్య పదజాలంతో మాట్లాడిన విషయంపై సోమవారం రామన్నపేట పోలీస్ స్టేషన్లో ఎస్ఐ డి.నాగరాజుకు కంప్లైంట్ ఇచ్చారు. ప్రజలను రెచ్చగొట్టే విధంగా, రైతులను తప్పుదోవ పట్టించేలా వ్యవహరించిన దోషులపై వెంటనే కేసు నమోదు చేసి, కఠినమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కోరారు.

## 20న మెడికల్ దుకాణాల బంద్‌కు సహకరించండి



**ప్రజాపక్షం/నకిరేకల్ :** జాతీయ సంస్థ ఏఐఓసీడీ అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర సంఘం టీటీసీడీఏ ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 20న నిర్వహించే రాష్ట్రవ్యాప్త ఫ మెడికల్ షాపుల బంద్‌ను విజయవంతం చేయాలని నకిరేకల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కోరారు.జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు చిలుకూరి పరమాత్మ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు మిరియాల కనకయ్య ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్,మున్సిపల్ కమిషనర్,సీఐలకు వినతిపత్రాలు అందజేశారు.బంద్‌కు సహకరించాలని అధికారులను కోరారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చిలుకూరి విశ్వనాథం,కార్యదర్శి కోలా సతీష్‌కుమార్,కోశాధికారి మిరియాల రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు చిలుకూరి జనార్ధన్, చిలుకూరి వెంకటేశ్వర్లు,జిల్లా సహాయ కార్యదర్శి దుస్సా సత్యనారాయణ,కోటగిరి శ్రీనివాసులు,మోహన్ తదితరులు పాల్గొన్నారు.